Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..








epaper.telanganaveena.com 23 ఆదివారం మార్చి 2025 సంపుటి :2 సంచిక: 179 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-





# ఆర్థికంగా దక్షిణాదికి కేంద్రం మొండిచేయి

## దక్షిణదిని దెబ్బతీసే కుట్ర

- ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు
- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

చెన్నై,మార్చి22(తెలంగాణ వీణ:

డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు.




# ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం

## తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే

## ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

## కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్

గజ్వేల్,మార్చి22తెలంగాణ వీణ:

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు .

# స్టాలింగ్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

## బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:

స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# చందర్ యాత్ర అభినందనీయం

## గోదావరి గోసకు ఎమ్మెల్సీ కవిత సంఘీ భావం




# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

## నిధులకు కొరత లేదన్న డిప్యూటి సిఎం

## రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

హైదరాబాద్,మార్చి22తెలంగాణ వీణ:

దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు.



# తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం

## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

## ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

న్యూఢిల్లీ,మార్చి22తెలంగాణ వీణ:

మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది.



# సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం

- ▶సీట్లు తగ్గితే మన వాయిస్ కూడా తగ్గుతుంది
- ▶మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- ▶డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

చెన్నై,మార్చి22(తెలంగాణ వీణ:

జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు.



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు.


మిగతా 2 లో

# చందర్ యాత్ర అభినందనీయం

గజ్వేల్,మార్చి22(తెలంగాణ వీణ:

గోదావరి గోస పేరుతో గోదావరిఖని నుంచి ఎర్రవెల్లి వరకు పాదయాత్ర చేపట్టిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంఘీభావం ప్రకటించారు. శనివారం నాడు ప్రజ్ఞాపూర్‌కు చేరుకున్న పాదయాత్ర వద్దకు వచ్చిన కల్వకుంట్ల కవిత గోదావరి గోస పాదయాత్రకు స్వాగతం పలికి ఈ సందర్భంగా కోరుకంటి చందర్‌ను అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి కుట్ర చేశాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి మేడిగడ్డపై దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. బ్యారేజీకి పర్రె పట్టిందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించడం, ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్‌ఏను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి



ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా... ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న కుట్రను ప్రజలు గమనించాలని కోరారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లల్లో మట్టికొడుతున్నదని ధ్వజమెత్తారు. లక్షాలది ఎకరాలు ఎండిపోతున్నా సిగ్గులేకుండా కాంగ్రెస్ నాయకులు చూస్తూ కూర్చున్నారు తప్పా రైతుల కష్టాలను చూడడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపించడానికి రామగుండం నుంచి జెండా ఎత్తుకొని కోరుకంటి చందర్ వచ్చారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, ఇప్పుడు కూడా కాంగ్రెస్‌పై పిడికిలి ఎత్తి పోరాటం చేస్తేనే పొలాలకు నీళ్లు వస్తాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నీటి కోసం పాదయాత్ర చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కృషి అభినందనీయ మని కొనియాడారు. ఒకప్పుడు తలాపున పారేటీ- గోదారి... మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గోదావరి నీటితో చెరువును నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలను ప్రతీ ఇంటికి చేరాయని స్పష్టం చేశారు.

# ఆర్థికంగా దక్షిణాదికి కేంద్రం మొండిచేయి

ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని

మొదటి పేజీ తరువాయి

మొదటి పేజీ తరువాయి

### సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన

# పౌరులమవుతాం

ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### తయారీ రంగం పూర్తిగా

# నిర్వీర్యం

వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

మొదటి పేజీ తరువాయి

# హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

### వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా-పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క

హైదరాబాద్,మార్చి22తెలంగాణ వీణ:

అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

### విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ,మార్చి22(తెలంగాణ వీణ:

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ-వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు- వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజిని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది. యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

# ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం

'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# భర్తను చంపి ప్రియుడితో మజా

### ముస్కాన్, సాహిల్‌ల కేసులో ఆసక్తికర విషయాలు

లక్నో,మార్చి22తెలంగాణ వీణ:

ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో వెలుగు చూసిన మర్చంట్ నేవీ మాజీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో మరిన్ని ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. హత్య అనంతరం తమ కదలికలను ఎవ్వరూ గుర్తించకుండా అతడి భార్య, ఆమె ప్రియుడు ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. ఇకపోతే ఈ కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు అప్పగించి త్వరగా శిక్ష పడేలా యత్నిస్తున్నారు. సౌరభ్ హత్య కేసుకు సంబంధించి ముస్కాన్, సాహిల్‌లకు కఠిన శిక్ష పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిగేలా చూస్తామని సీనియర్ పోలీసు అధికారి మీడియాకు వెల్లడించారు. 14 రోజల జ్యుడీషియల్ కస్టడీ ముగియగానే తమ కస్టడీలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఛార్జిషీటు దాఖలు చేయడాన్ని ప్రాధాన్యంగా తీసుకున్నామని, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. అయితే హత్య తరవాత ముస్కాన్, సాహిల్÷-లు హిమాచల్‌ప్రదేశ్ కసోల్‌లోని ఓ హోటల్‌లో భార్యా భర్తలుగా చెప్పుకొని ఆరు రోజులు గడిపినట్లు వెల్లడైంది. ప్రియుడు సాహిల్‌తో కలిసి భర్త సౌరభ్ శుక్లాను మార్చి 4న ముస్కాన్ హత్య చేసింది. మత్తుమందు ఇచ్చిన తర్వాత ఈ దారుణానికి ఒడిగట్టినట్లు- తెలిసింది. మృతదేహాన్ని ముక్కలుగా నరికి, డ్రమ్‌లో పెట్టి సిమెంట్‌తో సీల్ చేశారు. అనంతరం హిమాచల్ ప్రదేశ్‌కు వెళ్లారు. భార్యా భర్తలుగా చెప్పుకుని కసోల్‌లోని ఓ హోటల్‌లో మార్చి 10న దిగారు. అక్కడే ఆరు రోజులు ఉండి 16వ తేదీన వెళ్లిపోయారు. వారితోపాటు ఓ డ్రైవర్ కూడా ఉన్నట్లు- హోటల్ యజమాని పోలీసులకు వెల్లడించాడు. సాధారణంగా హిమాచల్‌కు వచ్చే టూరిస్టులు కొత్త ప్రదేశాలు చూస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తుంటారు.

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి -కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

సిద్దిపేట, మార్చి22(తెలంగాణ వీణ:

బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లులు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతా నికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరఫున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# వర్షపు నీటి ముంపు ప్రజలకు భోజన సౌకర్యం కల్పించిన చేసిన కాంగ్రెస్

**తెలంగాణ వీణ, హైదరాబాద్:**



శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి నాచారం అంబేద్కర్నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు వడ్డారు. మోరాళ్లలోతు నీరు రోడ్లపై ఇండ్లలోకి వచ్చిచేరడంతో నాచారం అంబేద్కర్ నగర్ ప్రజలు అసౌక ర్యానికి గురయ్యారు. దీంతో శనివారం విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ప్రజలకు బోజ నాలు ఏర్పాటు చేసి వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ నూతన కంటి రాజు, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్ఎర్ మోహన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొల్లం నరేష్ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికే ఇలా ఇండ్లలోకి వర్షపు నీరు వచ్చిచేరడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యదర్శి చిలుక నరేష్, ఏర్పుల సుజాత, టిహెచ్, బాల్ రాజ్, గ్రద్ద క్రాంతి, ఎన్ఎస్ఈయూఐ అధ్యక్షులు గౌడెల్లి రాకేష్, చందానాయక్, రాజశేఖర్, అబ్రహం, గౌరెల్లి సావిత్రితో పాటు వలువురు పాల్గొన్నారు.





# వీరుల బలిదానాలను దేశం మరచిపోదు

## (మార్చి 23 భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ బలిదానం ఐనరోజు: షహీద్ దివస్)

భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు బ్రిటిష్ పాల కులకు వ్యతిరేకంగా ఉద్య మాన్ని చేపట్టి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసారు. ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువ తకు కూడా ఆదర్శం.మార్చ్ 23న ఒకే రోజు దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లలో రాజ్ గురు చిన్నవాడు. ఆయన వయస్సు కేవలం 22 మాత్రమే. భగత్ సింగ్ 23ఏళ్ల వాడు కాగా సుఖ్ దేవ్ 24ఏళ్ల వయస్సు వాడు.తమ అస మాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాప కార్థం షహీద్ దివస్‌గా ప్రక టించారు.



### సైమన్ గో బ్యాక్

సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశంలో సైమన్ గో బ్యాక్ ఉద్యమాన్ని స్వాతంత్ర్య ఉద్యమకారులు తెరలేపారు. అందులో భాగంగా లాహోర్‌లో లాలా లజపతి రాయ్ బ్రిటిష్ సాయుధ బల గాలను ఎదురొడ్డి నిలిచారు. సూపరిం టెండెంట్‌గా సాండర్స్ లాఠీతో లాలా లజపతిరాయ్ పై విరుచు కు పడ్డాడు. తల పగలగొట్టాడు, ఛాతీపైనా గాయ మంది. పంజాబ్ కేసరి నేల కొరిగాడు.

### పెల్లుబికిన ఆగ్రహం

లాలాలజపతిరాయ్ మరణం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులలో ఆగ్రహాన్ని నింపింది. చెమర్చిన కళ్లతోనే సాండర్స్ అంతు చూశారు. కసి తీరా కాల్చి చంపారు. ఆ హత్యకు కారణమైన వారిని ఉరితీయాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది. అనంతరం 1929లో అసెంబ్లీపై బాంబులు విసిరారు. ఆ సంఘటనలో ఎవరూ గాయపడలేదు. అనంతరం ముగ్గురు లొంగిపోయారు. దేశం నుంచి బహిష్కరణకు గురయ్యారు. అనంతరం వారిపై బ్రిటిష్ ప్రభుత్వం సాండర్స్ హత్యా నేరం మోపింది. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు నేరాన్ని ఒప్పుకున్నారు. కోర్టులో బ్రిటిష్ వ్యతిరేక నినాదాలు చేశారు.

### కోర్టు వారికి ఉరిశిక్ష విధించింది.

### వందలాది భగత్ సింగ్ లు పుట్టుకొస్తారు

ఉరి కంబాన్ని ఎక్కే కొద్ది రోజుల ముందు భగత్ సింగ్ తన మాతృమూర్తితో ఇలా అన్నారు. 'నేను చనిపోతే దేశానికి అదో ఉత్పాతంగా మిగిలిపోతుంది. నేను నవ్వుతూ మృత్యువుని అల్లుకుంటే భారతదేశంలో వున్న మాతృమూర్తులు అందరూ తమ బిడ్డలు భగత్ సింగ్‌లా కావాలని కోరుకుంటారు. బలీయమైన స్వాతంత్ర్య కాంక్ష వున్న సమరయోధులు అసంఖ్యాకంగా ఉద్భవిస్తారు. అప్పుడే విప్లవ యోధులు సాగిస్తున్న పోరాటాన్ని నిలువరించడం దుష్ట శక్తులకు సాధ్యం కాదు అని చెప్పారు.

### చిన్న వయసులోనే బలిదానం

తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఈ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఈ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీదీ దివాస్‌గా ప్రకటించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరి కంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరిగిపోనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో సంతోషంగా స్వీకరించారు. 1931 మార్చి 23 న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికి బలిచ్చారు.

### దేశ హితం కోసం పునరంకితం కావాలి

అలుపెరగని పోరాటం చేసిన మహ నీయులు సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్ లు అమరులయిన ఈ రోజు, వారి బలిదానాలను స్మరించుకుంటూ, వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలి.
ఇదే మనం వారికి అర్పించే ఘన నివాళి.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా...తెలంగాన సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు.9848445134**

# భారీ వడగళ్ల వర్షంతో జలమయం

**వికారాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట, నవాబుపేట మండలాల్లో వడగండ్ల వాన కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు వీయడంతో నవపేట మండలం చిట్టిగిద్ద గ్రామ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో వడగండ్ల వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఉరుములు, మెరుపులతో మొదలైన వాన గంటసేపు కురిసింది. భారీ వర్షానికి జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. జహీరాబాద్‌తోపాటు- మునిపల్లి, ఝురాసంగం మండలాల్లోనూ మోస్తారు నుంచి భారీ వర్షం పడింది. మునిపల్లి మండలంలోని బుదేరా, మేళాసంఘం గ్రామాల్లో వడగండ్ల వాన దంచి కొట్టింది.




# ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సర్క్యులర్ కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ...

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ప్రెస్ మీట్.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష,కార్యదర్శులు దృహన్,శివశంకర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులైన వీసీ ఈ నెలలో జారీ చేసినటువంటి ప్రజాస్వామిక సర్క్యులర్కు వ్యతిరేకంగా యూనివర్సిటీ లోని 8 కళాశాలలు 22 హాస్టళ్లు తిరిగి ఏబీవీపీ ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేస్తూ సంతకాలు తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 4731 విద్యార్థినీ,విద్యార్థులు 96 మంది ప్రొఫెసర్ లు మరియు 287 నాన్-టీచింగ్ స్టాఫ్ యొక్క సంతకాలను సేకరించడం జరిగింది. వీరందరూ కూడా ప్రత్యక్షంగా ఈ యొక్క సర్క్యులర్ని వ్యతిరేకిస్తున్నారు వీరితోపాటు మిగతా వారందరు కూడా వ్యతిరేకిస్తున్నా అడ్మినిస్ట్రేషన్ పోస్టులో ఉన్నందున వారు ఏబీవీపీ తో పరోక్షంగా సర్క్యులర్ వెనక్కి తీసుకునేంత వరకు సాయశక్తుల తోడుంటామని మాట ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఇలా యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యార్థినీ విద్యార్థులు నాన్ టీచింగ్ స్టాఫ్ ఇలా అందరూ వ్యతిరేకిస్తున్నప్పటికీ వీ.సీ. కుమార్ ఒంటెద్దు పోకడలతో ప్రభుత్వ కుట్రలో భాగంగా ఈ యొక్క యూనివర్సిటీని ప్రభుత్వ విద్యను నిర్వీర్య పరుస్తూ నీరు చేందుకే ఇలాంటి సర్కులర్లను జారీ చేశారని అన్నారు ఎన్నో ఉద్యమాలకు పురుడు పోసిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ ఇలాంటి యూనివర్సిటీలో ఉద్యమాలకు తావు లేదనడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సినటువంటి పోలీస్ అధికారులు నిన్న ప్రెస్ మీట్ పెట్టి ఈ యొక్క అప్రజాస్వామికమైనటువంటి సర్కులర్ కు సపోర్ట్ చేస్తూ నిరసనలు ధర్నాలు చేయొద్దనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు అసాంఘిక కార్యకలాపాలంటే ఏమిటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు.ఎవరు ఎన్ని బెదిరింపులకు గురిచేసినప్పటికీ ఈ యొక్క సర్క్యులర్ని వెనక్కి తీసుకునేంత వరకు రాజీ లేకుండా చివరి వరకు పోరాడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలు రాజు రాష్ట్ర కార్యసమితి సభ్యులు కమల్ సురేష్ హరిప్రసాద్ మరియు విద్యార్థి నాయకులు కోటి,రాహుల్,చిరంజీవి,నితీష్,శ్రీకర్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ

నిజం నిర్భయంగా తెలుపుతాం..

హైదరాబాద్



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన ఈసీఐఎల్ లో జీవీఎస్ గ్రాండ్ ఓయో హోటల్ ను సీజ్ చేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## మైనర్లను ఓయో హోటల్ కు అనుమతించడం సిగ్గు చేటు

## రాష్ట్ర ప్రభుత్వం ఓయో హోటళ్లపై ఉక్కుపాదం మోపాలిఐ-ఏఐవైఎఫ్ డిమాండ్

**తెలంగాణ వీణ, కాప్రా :**

మైనర్లను నిబంధనలకు విరుద్ధంగా ఓయో హోటల్ కు అనుమతించి అసాంఘిక కార్యకలాపాలకు ప్రేరేపిస్తున్న ఈసీఐఎల్, కమాలనగర్ లోని జీవీఎస్ గ్రాండ్ ఓయో హోటల్ ను సీజ్ చేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హోటల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లలోకి మైనర్ లను అనుమతించొద్దని ఉన్న, ఆ నిబంధనలను ఉల్లంగిస్తూ జీవీఎస్ గ్రాండ్ హోటల్ యాజమాన్యం కాసులకు కక్కుర్తి పడి మైనర్ లను అనుమతించిందని వారు ఆరోపించారు. ఈ కారణంగానే గత రెండు రోజుల క్రితం సదరు హోటల్ లో ఇద్దరు మైనర్లను అనుమతించడం, వారిపై లైంగిక వేధింపులు జరగడం, తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు వారిని రెస్క్యూ చేశారన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారన్నారు. అదే విధంగా ఓయో హోటళ్లలో అసాంఘిక కార్యకలాపాలు యథేచ్ఛగా జరుగుతున్నా, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఈ విషయం పై స్పందించి, తగు కఠిన చర్యలకు అదేశించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరియు హైదరాబాద్ వ్యాప్తంగా ఓయో హోటళ్ల పేరిట విచ్చలవిడిగా రెసిడెన్షియల్ ప్రజా జనావాసాల మధ్య పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, వీటికి (జిహెచ్ఎంసి) యంత్రాంగం ఏమి అనుమతులు ఇస్తుందో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థల చుట్టు పక్కల ఉన్న ఓయో హోటళ్లను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. మహిళలు, విద్యార్థినులకు పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని వారు అన్నారు. ప్రజా శ్రేయస్సు కోరుకునే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి తక్షణమే ఓయో హోటల్స్ లో జరుగుతున్న అన్ని రకాల కార్యకలాపాలపై దృష్టి సారించి, ముమ్మర విస్తృత తనికీలు చేపట్టాలని, లేకుంటే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షురాలు రజినీ, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి గిరి బాబు, ఉపాధ్యక్షుడు శేఖర్, రవి, కుమార్, సోహైల్, ఏఐఎస్ఎఫ్ నేతలు సతీష్ కుమార్, మహేష్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.







# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించమని జోనల్ కమిషనర్ని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితెలంగాణ వీణ, ఉప్పల్.... ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జిహెచ్ఎంసి ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గం లోనీ చిల్కానగర్ డివిజన్ లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్ట్రాం వాటర్ డ్రైన్ పనుల కొరకు నిధులు కేటాయించమని విజ్ఞప్తి చేశారు.స్ట్రాం వాటర్ డ్రైన్ , సివరేజ్ పైప్ లైన్లు పూర్తయిన ప్రాంతాలలో సిసి రోడ్లు శాంక్షన్ ఇవ్వాలని,అదేవిధంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఓపెన్ జిమ్ సాంక్షన్, అదేవిధంగా ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి కాకుండా, ప్రహరీ గోడలకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన ప్రతిపాదించిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతూల ప్రభుదాస్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# కార్మిక నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**జూలూరుపాడు మార్చి 22 తెలంగాణ వీణ**

ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయాలనిశనివారం హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద జరిగే కార్మిక సంఘాల జేఏసీ ధర్నా కు వెళ్లకుండా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దులను ముందస్తుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు పోలీసులు అరెస్టు చేశారని ఇది అప్రజాస్వామిక చర్య అని, కార్మిక సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎదులాపురం గోపాలరావు, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దు లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ ముద్రించాలని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు కార్మిక నాయకుల వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గకరమని అన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యక హక్కులను హరించి వేయటం సరి అయింది కాదన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోటి మందికి పైగా ఉన్నారని, నేడు రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలతో, చాలీ,చాలని జీతాలతో వీరంతా సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021 లో ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాల జీవోలను ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారని, కనీస వేతనాల సలహా మండలిలో గత ప్రభుత్వము, యాజమాన్యం మరియు కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం కనీస వేతనాల జీవోలను ఫైనల్ చేశారని,జీవోలను ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. 2021 జూన్ లో విడుదల చేసిన జీవోలను నేటికీ గెజిట్ ముద్రించకపోవడం దుర్మార్గం అన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం, ఈనాటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొందూ దొందే అన్న చందంగా పరిస్థితి ఉందన్నారు. 2021 లో విడుదల చేసిన 5 జీవోలలో జీవో నెంబర్ 21 సెక్యూరిటీ సర్వీసెస్, జీవో నెంబర్ 22 రోడ్ మరియు బిల్డింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 23 స్టోర్ బ్రేకింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 24 కన్స్ట్రక్షన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ వర్కర్స్, జీవో




నెంబర్ 25 ప్రైవేట్ మోటార్ వర్కర్స్ అయిదు జీవోలలో కనీస బేసిక్ వేతనం 18 వేల 19 రూపాయలుగా నిర్ధారించారని అన్నారు. ఆనాటి నుండి వీడిఏ పాయింట్లు కలుపుకుంటే నేడు అది 22 వేల రూపాయలు అవుతుందన్నారు. ఈ జీవోలను గెజిట్ చేస్తే వీటి ప్రాతిపదికగా మిగతా జీవోలను కూడా సవరిస్తే కార్మిక వర్గానికి ఒక మంచి ఊరట లభిస్తుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరల వలన చాలీ,చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారమై కార్మిక వర్గం ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. ప్రభుత్వం కొన్ని సంవత్సరాలుగా జీవోలను సవరించకుండా కాలం గడపడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని కార్మిక సంఘాల తరపున ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెట్టిందన్నారు. అందుకే గత ప్రభుత్వాన్ని కార్మిక వర్గం ఇంటికి పంపింది అన్నారు. ఈ విషయాన్ని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించి తక్షణమే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ యువ వికాస పథకం ఓ వరంలా, రేషన్ కార్డులో పేరు లేకపోవడంతో శాపంగా మారుతోంది

**- ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా.**

**జూలూరుపాడు మార్చి 22 తెలంగాణ వీణ**

రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని,లేనియెడల రాజీవ్ యువ వికాసం కు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకోవాలని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జూలూరుపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కరుణకర్ రెడ్డి కు వినతి పత్రం అందజేశారు అనంతరం మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 15 నెలలు గడుస్తుందని, అయినప్పటికీ రేషన్ కార్డులు మంజూరు విషయంలో ఇప్పటికీ జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా మార్చి 8న రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పి రెండు వారాలు కావాస్తున్నా రేషన్ కార్డులు ఇంక పంపిణీ చేయలేదన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆదిలోనే హంసపాదులా మారిందని విమర్శించారు.యువకులు, నిరుద్యోగులు పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని, రాజీవ్ యువ వికాస పథకం ఓ వరంలా, రేషన్ కార్డు లేకపోవడం, రేషన్ కార్డులో పేరు లేకపోవడంతో శాపంలా మారిందని అన్నారు.ఇప్పటికైనా రేషన్ కార్డులను మంజూరు చేసి నిరుద్యోగుల కు ఉపాధి కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పసుపులేటి వంశీ, చింటు, కొండ హనుమంతరావు, బబ్లు అభి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మర సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు మహబూబ్ నగర్

**మహబూబ్ నగర్ తెలంగాణ వీణ జిల్లా ప్రతినిధి)మార్చ్ 22**

మహబూబ్నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో కుమ్మరసంఘం మరియు అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో తొలి తెలుగు చక్రవర్తి శాలివాహన శక సృష్టికర్త శాలివాహనుడి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గన్న జిల్లా గౌరవ అధ్యక్షులు వి. రామచంద్రయ్య ,జిల్లా కోశాధికారి రవి శేఖర్ ,బీసీ సభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు కాడి శ్రీనివాస్ ,బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ సాగర్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టుగాడి ప్రభాకర్, యాదవ సంఘం అధ్యక్షులు సత్యం యాదవ్, కుమ్మర సంఘం మహబూబ్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప ,ప్రచార కార్యదర్శి రవికుమార్, సలహాదారులు నరసప్ప, వెంకటాయ ఉప సర్పంచ్, డీలర్ రాజు ,టి కే నాగరాజు, మహబూబ్నగర్ మండల అధ్యక్షులు మాసయ్య ,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జడ్చర్ల నియోజకవర్గం యూత్ కన్వీనర్ పవన్ ,బాలనగర్ మండల గౌరవ అధ్యక్షులు వెంకటయ్య ,మూసాపేట మండల అధ్యక్షులు బాలచందర్, గాజులపేట రామచంద్రయ్య ,అడ్డాకుల మండల అధ్యక్షులు రాములు, సీసీ గుంట మండల అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య , బుచ్చన్న మల్లేష్ ,నరేందర్ ,నరేష్ ,అన్ని కుల సంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించాలి

## రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలి సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి జిల్లా ఎస్పీ .డి.ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ తెలంగాణ వీణ ప్రతినిధి)( మార్చి 22 )**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి క్రైమ్ మీటింగ్ సమావేశాన్ని జిల్లా ఎస్పీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలని అన్నారు. నేర నియంత్రణలో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రి పూట గస్తి బీట్లు, పెట్రోలింగ్ నిర్వహించాలని 100 కాల్ కి వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారికి తక్షణ సహాయం అందజేయలాని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, తూప్రాన్ డిఎస్పి .వెంకట రెడ్డి, రామయంపేట్ సీఐ . వెంకటరాజ గౌడ్, మెదక్ రూరల్ సీఐ .రాజశేఖర్ రెడ్డి, తూప్రాన్ సీఐ .రంగ కృష్ణ, నర్సాపూర్ సీఐ . జాన్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యాపారులమోసం చేసిన కేటుగాడు

## అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మ్మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.



# నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

## దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి

**న్యూఢిల్లీ,మార్చి22(తెలంగాణ వీణ:**


మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# సైకో వీరంగం..
# రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

## పలువురికి గాయాలు

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్‌గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్నొచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్-విజ యవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రీ కుటీర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

# భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహార్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్,మార్చి22తెలంగాణ వీణ:**

పదో తరగతి పరీక్ష రాసి సోదరుడితో వస్తున్న యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. పదవ తరగతి పరీక్షలు రాసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. టిఎన్‌జివొ కాలనీకి చెందిన యువకుడు, తన సోదరిని పదవ తరగతి పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా.. వాళ్లు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి ఆర్టిసి డబుల్ డెక్కర్ బసు కింద పడింది.

# ఘనంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## పల్లకీమోసిన నిర్మాత దిల్‌రాజ్

**నిజామాబాద్, మార్చి22(తెలంగాణ వీణ:**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన ఇందూరు తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల రెండో రోజు శుక్రవారం జరిగిన ఉత్సవాల్లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ఆయన సోదరులు నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, నాయకులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేష వాహనంపై స్వామిని ఊరేగించారు. ఆచార్య గంగోత్రి రామానుజదాసు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శేష వాహనం వల్ల నాగ దోషాలు తొలిగిపోతాయని స్వామి అన్నారు. యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీకర్ కుమారాచార్యులు, స్వామి రోహిత్ కుమా రాచార్యులు, విజయ్ స్వామిల ఆధ్వర్యంలో పూజాదికార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భా స్కర్, మురళి, చిన్నయ్య, గంగారెడ్డి, నరేష్, సురేష్, రవి, పాల్గొన్నారు.



# కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ బోల్తా

## 16 మంది కూలీలకు గాయాలు

**మంథని,మార్చి22(తెలంగాణ వీణ:**

పెద్దపల్లి జిల్లా మంథని మండలం నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం ఉదయం వ్యవసాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో 16మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లారంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలుదేరారు. ఈ క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలినవారిని పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్లకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మెట్రోరైల్ సమయం పొడిగింపు

## ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా నిర్ణయం

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

హైదరాబాద్ మెట్రో రైలులో ప్రయాణించే పాసింజర్స్‌కు సమయాన్ని పొడిగిస్తూ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు లాస్ట్ మెట్రో రైలు నైట్ 11 గంటలకు బయలుదేరి 12 గంటలకు గమ్యస్థానానికి రీచ్ అవుతుంది. ఇకపై చివరి మెట్రో రైలు 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి 1:10 నిమిషాలకు గమ్యం చేరుకోనుంది. అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. నాగోల్, ఉప్పల్ స్టేడియం, ఎన్‌జీఆర్‌ఐ స్టేషన్‌లలో మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. దీంతో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచులు వీక్షించేవారికి.. ఆ మార్గాల గుండా ప్రయాణించేవారికి ఈ సౌకర్యం ఉపయోగకరం. మార్చి 22న నుంచి -2025 సీజన్ స్టార్ట్ అవుతున్న క్రమంలో మెట్రో ఈ సౌకర్యాన్ని కల్పించింది. మార్చి 22 నుంచి ఈ ఐపీఎల్ సీజన్ ముగిసేవరకు ఆ స్టేషన్స్ గుండా లాస్ట్ ట్రైన్స్.. రాత్రి 12.15 గంటలకు స్టార్ట్ అయ్యి.. 1.10 గంటలకు గమ్యస్థానాలకు చేరుకుంటాయని మెట్రో యాజమాన్యం వెల్లడించింది. భారత్‌లో బిగ్ క్రికెట్ ఫెస్టివల్ "ఐపీఎల్-2025" మార్చి 22 నుంచే స్టార్ట్ అవుతోంది. ఫస్ట్ మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు తలపడుతున్నాయి. తెలంగాణలోని ఐపీఎల్ అభిమానులకు ఈసారి మామలు బోనాంజా కాదు.. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం ఈ సీజన్‌లో మొత్తం 9 మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తోంది. హైదరాబాద్‌లో జరగనున్న 9 మ్యాచుల్లో 7 లీగ్ మ్యాచ్‌లు కాగా.. ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు 2 ఉన్నాయి. ఉప్పల్‌లో ఈ ఆదివారం జరిగే తొలి మ్యాచ్‌లో హోమ్ టీమ్ సన్‌రైజర్స్.. రాజస్థాన్ రాయల్స్‌తో తలపడుతుంది. తొలి మ్యాచ్ మధ్యాహ్నం ప్రారంభమవుతుండగా.. హైదరాబాద్‌లో జరిగే మిగిలిన మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు స్టార్టవుతాయి.

# పెరుగుతున్న విద్యుత్ వాడకం

## వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. ముమ్ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# జవాబుదారీతనం లేని ఎయిండియా

## విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం

**ముంబై,మార్చి22(తెలంగాణ వీణ**

ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

# మంచినే ఆలోచించాలి ..ఆచరించాలి!

## ( ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,మార్చి22(తెలంగాణ వీణ:**

మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువడదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించుకోవాలి.

# భయ్యాసన్నీయాదవ్‌పై లుక్‌ఔట్ జారీచేసిన పోలీసులు

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

సూర్యాపేటలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు నమోదు అయ్యింది. నూతనకల్ పోలీస్‌స్టేషన్‌లో యూట్యూబర్ ఇన్‌ఫ్లూయెన్సర్ భయ్యా సన్నీ యాదవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. సన్నీయాదవ్ విదేశాల్లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు.. లుక్‌ఔట్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈనెల 5న సన్నీ యాదవ్‌పై బెట్టింగ్ యాప్ ప్రమోషన్‌పై సుమోటో కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే కేసు నమోదు చేసిన పోలీసులు తాజాగా లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. త్వరలోనే అతడిని పట్టుకుంటామని సూర్యాపేట పోలీసులు చెబుతున్నారు. దేశ విదేశాల్లో బైక్‌పై రైడ్ చేస్తున్న సన్నీ యాదవ్.. ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, సోషల్ మీడియా వేదికగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశాడు. ఈ నేపథ్యంలోనే ఈనెల 5న నూతనకల్ పోలీస్‌స్టేసన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు లుక్‌ఔట్ నోటీసులు జారీ చేయడంతో ఎలాగైన సన్నీ యాదవ్‌ను విదేశాల నుంచి రప్పించి అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక.. బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల్లో బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మైనంపల్లి హనుమంతరావు ఫిర్యాదు చేశారు. అలాగే ఓయూలో బెట్టింగ్ యాప్ ప్రోత్సహిస్తున్న వారిపై జనసేన విద్యార్థి విభాగం ఫిర్యాదు చేసింది. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహిస్తున్న జబర్దస్త్ వర్ష, హర్ష సాయిలపై జనసేన విద్యార్థి విభాగం అధ్యక్షుడు సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు. బెట్టింగ్ యాప్‌తో చావులకు కారణమైన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పిర్యాదులో తెలిపారు. సినీ నటుడు అలీ సతీమణి జూబెద, లాస్య యూట్యూబ్ ఛానెల్స్‌ను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు.

# నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోని సింగరేణి

## 72 మిలియన్ టన్నులు ఉత్పత్తి నిర్దేశించగా.. 65.90 టన్నులు మాత్రం ఉత్పత్తి

**హైదరాబాద్,మార్చి22(తెలంగాణ వీణ:**

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. భారీ బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులు సాధించేందుకు శతవిధాలా ప్రయత్నించిన సింగరేణి చతికిల పడి పోయింది. మార్చి 21 నాటికి సింగరేణి సంస్థలో 65.90 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం కేవలం పది రోజులు మిగిలి ఉండడం 10 రోజుల్లో 6.1 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇది ఎట్టి పరిస్థితుల్లో సాధ్యమయ్యే అవకాశాలు కనిపించడం లేదు ప్రస్తుత మార్చి నెలలో యావరేజ్‌గా ప్రతిరోజు రెండున్నర లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరుగుతుంది. అంటే మిగిలిన 10 రోజుల్లో కేవలం రెండున్నర మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించే అవకాశాలతో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధన సాధ్యం కాదని ఇప్పటికే అధికారులు చేతులెత్తేశారు. గత ఏడాది ఇదే కాలంలో 67.63 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది గత ఏడాది కన్నా ఇప్పటికే 17.28 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడి ఉండడం వల్ల గత ఏడాది సాధించిన 70.02 మిలియన్ టన్నులు కూడా సాధించే అవకాశాలు కనిపించడం లేదు. బొగ్గు ఉత్పత్తి తగ్గడం లాభాలపై ప్రభావం చూపుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సింగరేణి సంస్థలు బొగ్గు ఉత్పత్తి వెనుకబడినప్పటికీ ఇప్పటికే ఇల్లందు ఏరియా 105% రామగుండం డివిజన్ త్రి ఏరియా 101% బొగ్గు ఉత్పత్తి సాధించడం విశేషం మార్చి నెలలో అధికారులు చేసిన కృషి కారణంగా కార్మికులు అధికంగా కష్టపడడం వల్ల భారీ బొగ్గు ఉత్పత్తి సాధ్యమైంది. మార్చి 1 నుండి 21 వరకు 5215470 టన్నుల లక్ష్యానికి గాను 5814588 టన్నులు (111%) సాధించింది. కార్మికులకు ప్రవేశపెట్టిన ప్రోత్సాహక బహుమతులు బొగ్గు ఉత్పత్తి మార్చి నెలలో పెరగడానికి కొంత తోడ్పడింది. ఏది ఏమైనా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గడాన్ని సీరియస్ గా పరిగణిస్తూ సింగరేణి యాజమాన్యం సమీక్ష చేస్తుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించిన సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు మిలియన్ టన్నుల అదనపు బొగ్గు ఉత్పత్తి సాధించి 72 మిలియన్ టన్నులు టార్గెట్గా నిర్ణయించింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 68.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమయ్యే అవకాశాలతో వెనుకబడి ఉన్నాం 3.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి వల్ల అనుకున్నా ఆదాయం తగ్గి లాభాల్లో సైతం తేడాలు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా

## 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ

## రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి22తెలంగాణ వీణ:**

ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థికశాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశామని తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించామని తెలియచేసింది. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించింది. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బ తీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

# సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్

## విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్,మార్చి22తెలంగాణ వీణ:**

తెలుగు మోటోవ్లాగర్‌గా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా పేరొందిన బయ్యా సన్నీ యాదవ్ మరోసారి వార్తల్లో నిలిచాడు. సూర్యాపేట జిల్లాలోని నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన ఆరోపణలపై నమోదైన కేసులో అతను ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు సంబంధించి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. అయితే తదుపరి విచారణను మార్చి 24కి వాయిదా వేసింది. సన్నీ యాదవ్‌పై మార్చి 5న నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అతను తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను పలుమార్లు ప్రమోట్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై స్థానిక పోలీసులు ఫిర్యాదు ఆధారంగా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదైన తర్వాత సన్నీ యాదవ్ పరారీలో ఉన్నట్లు- తెలుస్తోంది, దీంతో అతని కోసం లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. పోలీసులు అతన్ని త్వరలో పట్టుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకోవడానికి సన్నీ యాదవ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది, కానీ తదుపరి నిర్ణయం తీసుకునేందుకు మరింత సమయం కావాలని, విచారణను మార్చి 24కు వాయిదా వేసింది.

# మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్

**హైదరాబాద్,మార్చి22తెలంగాణ వీణ:**

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

## తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు

**న్యూఢిల్లీ,మార్చి22తెలంగాణ వీణ:**

ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# పోసానినికి బెయిల్.. జైల్ నుంచి విడుదల

**గుంటూరు,మార్చి22(తెలంగాణ వీణ:**

చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయి, గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శుక్రవారం ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటు-ంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాండ్‌లో ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు- సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు- దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిత్ర పరిశ్రమపై అసభ్యకరమైన కామెంట్లు చేశాడంటూ ఆయనపై స్థానికులు కేసు పెట్టారు. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటు-న్న ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఓబులవారిపల్లెకు తీసుకెళ్లారు. కోర్టులో హాజరుపరిచారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 22 వరకు ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారు.

# వివాఖ మేయర్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం

## కలెక్టర్‌కు కూటమి కార్పోరేటర్ల నోటీస్

**విశాఖపట్టణం,మార్చి22(తెలంగాణ వీణ:**

విశాఖపట్నంలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. వైసీపీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కూటమి పార్టీలు సిద్ధమయ్యాయి. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కూటమి నేతలు జిల్లా కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానంపై నోటీస్ ఇచ్చారు. కొద్దిరోజుల క్రితమే మేయరుపై అవిశ్వాసం పెట్టడానికి టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు సంతకాలు సేకరించారు. టీడీపీ అధిష్టానం ఆదేశాల మేరకు నగర ఎమ్మెల్యేలు జీవీఎంసీ మేయర్ పీఠాన్ని దక్కించుకునే దిశగా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ మేయరుపై అవిశ్వాసానికి సర్వం సిద్ధం అయింది. విశాఖ నగరంలో మొత్తం 98 కార్పోరేటర్ స్థానాలు ఉన్నాయి. వంశీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందటంతో ప్రస్తుతం 97 మంది కార్పొరేటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ తరపున 29 మంది కార్పోరేటర్లుగా గెలిచారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11 మంది వైసీపీ నుంచి టీ-డీపీలోకి వచ్చారు. జనసేనకు ముగ్గురు కార్పోరేటర్లు ఉండగా..వైసీపీ, స్వతంత్ర కార్పోరేటర్లు ఏడుగురు జనసేనలో చేరారు. బీజేపీ నుంచి ఒకరు కార్పోరేటర్‌గా గెలవగా.. వైసీపీ నుంచి ఒకరు చేరారు. సోమవారం మరో తొమ్మిది మంది టీ-డీపీలో చేరడానికి సిద్ధమయ్యారు. వీరితో పాటు- విశాఖపట్నం, అనకాపల్లి కూటమి తరపున గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలుపుకుని 109 ఓట్లకుగాను, కూటమి బలం 73కు చేరింది. సీపీఐకి చెందిన స్టాలిన్, ముత్తంశెట్టి కూతురు కూటమికే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.

# లారీని ఢీకొన్న టూరిస్ట్ బస్సు

## 11మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు

**ఒంగోలు,మార్చి22(తెలంగాణ వీణ:**

రోడ్డు ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. శనివారం ఉదయం ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు వద్ద ఆగి ఉన్న లారీని టూరిస్ట్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 11 మంది విద్యార్థులకు తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు, ఇతర వాహనదారులు సమాచారాన్ని పోలీసులు, 108 సిబ్బందికి అందించారు. దీంతో బాధితులను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కృష్ణా జిల్లాలో సైన్స్ ఫేర్‌లో పాల్గొన్న విద్యార్థులను విహారయాత్ర కోసమని ప్రకాశం జిల్లాకు తీసుకెళ్లారు. తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. అయితే డ్రైవర్ నిద్రమత్తా లేక అతివేగం కారణంగా ప్రమాదం జరిగిందా? అనే విషయాలు తెలియాల్సి ఉంది.

# ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

## కేంద్ర పథకాలు, నిధులపై ఆరా

**అమరావతి,మార్చి22(తెలంగాణ వీణ:**

ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, ఢిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్

**తెలంగాణ వీణ, చేగుంట**

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో %జవీ=ఖీ% 60,000 చెక్ పంపిణీ కార్యక్రమం చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో లి లి చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆధ్వర్యంలో మంద సురేష్ . సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను వారి తండ్రి మందసత్యం కు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీకాంత్, రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చిన్నాశెన్న నర్సింహ,ఉపాధ్యక్షులు తిగుళ్ల రాజు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు, మరియు జ్ఞానేశ్వర్, సీనియర్ నాయకులు ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్, మహేష్, ఎండి నసీరుద్దీన్,శంభుని నారాయణ,మంద రాజులు,చాకలి పాండు గంట్యాల శ్రీనివాస్,తాళ్లపల్లి ప్రవీణ్, చౌదరి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు





23 ఆదివారం మార్చి 2025



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు



## ముంబయిని ట్రోల్ చేసిన ఆర్సీబీ



ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్? బెంగళూరు వివాదానికి తెర తీసింది. ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ మార్పు జరిగిన తీరును ఎగతాళి చేస్తున్నట్లుగా ఉన్న ఆర్సీబీ వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్సీబీకి చెందిన 'మిస్టర్ నాగ్స్' ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటిదార్?తో ముచ్చటిస్తున్న సందర్భంలో ముంబయి ఇండియన్స్‌ను ట్రోల్ చేశాడు. ఇంతకీ అతడు ఏమన్నాడంటే? 'పటీదార్ మొత్తానికి నువ్వు కెప్టెన్ అయ్యావు. ఆర్సీబీ గత కెప్టెన్లు నీ ఎంపికకు మద్దతు ఇచ్చారు. విరాట్, డుప్లెసిస్ నీకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఐపీఎల్?లో మిగతా జట్ల కెప్టెన్సీ మార్పు కూడా ఇలాగే జరిగిందని నువ్వు అనుకుంటున్నావా?' అని అడిగాడు. దానికి పటీదార్ కాంట్రవర్సీలకు ఛాన్స్ ఇవ్వకుండా 'నన్ను మన్నించండి. నాకు ఆ విషయాలేమీ తెలియవు' అని తెలివిగా చెప్పి తప్పించుకున్నాడు. దీనికి 'రజత్ నీకు నిజంగా తెలియదా? అయితే ఎందుకు నవ్వుతున్నావు? అంటే నీ ఉద్దేశం  అనే కదా!' (ముంబయి ఇండియన్స్‌కు తెలియదు అనే అర్థంలో) అని మిస్టర్ నాగ్ అన్నాడు. పటీదార్- నాగ్స్?కు మధ్య జరిగిన ఈ చిట్?చాట్? సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అయితే గతేడాది హార్దిక్ పాండ్యను ముంబయి తిరిగి జట్టులోకి తీసుకుంది. రోహిత్ శర్మ స్థానంలో పాండ్యను మేనేజ్?మెంట్ కెప్టెన్‌గా నియమించింది. ఈ నిర్ణయాన్ని రోహిత్ అభిమానులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో హార్దిక్- రోహిత్ మధ్య విభేదాలు తలెత్తాయని, ఇది డ్రెస్సింగ్ రూమ్‌లో ఉద్రిక్తతలకు దారి తీసిందనే ప్రచారం జరిగింది. ఇక హార్దిక్ ఆ సీజన్?లో ఫ్యాన్స్?కు టార్గెట్? అయ్యాడు. అతడిని తీవ్రంగా ట్రోల్ చేశారు.



## బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు

### నెటిజన్ల నుంచి గట్టిగా తగిలిన సెగ


### ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్



భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేదు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %శూా% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు.

బుమ్రాపై బెన్ డకెట్ వివాదాస్పద వ్యాఖ్యలు
నెటిజన్ల నుంచి గట్టిగా తగిలిన సెగ
ట్విట్టర్ అకౌంట్ డీ యాక్టివేట్ చేసిన బెన్ డకెట్

భారత్ లెజెండరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై నోరుపారేసుకున్న ఇంగ్లాండ్ క్రికెటర్ బెన్ డకెట్‌కి నెటిజన్ల నుంచి సెగ తగిలింది. సోషల్ మీడియాలో అతడిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం వల్ల దెబ్బకు తన ఎక్స్? (గతంలో ట్విట్టర్) అకౌంట్ డీ యాక్టివేట్ చేసేశాడు. 2025 ఐపీఎల్ ముగిసిన వెంటనే టెస్టు సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్‌కి భారత్ వెళ్లనుంది. ఈ టెస్టు సిరీస్‌కి సంబంధించి బుమ్రా గురించి డకెట్ చేసిన వ్యాఖ్యల వల్ల వివాదం మొదలైంది. డకెట్ 'మెయిల్ స్పోర్ట్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బుమ్రా బౌలింగ్‌ని ఎదుర్కోవడం గురించి చాలా కాన్ఫిడెంట్‌గా మాట్లాడాడు. 'నేను ఇంతకు ముందు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో అతడిని ఎదుర్కొన్నాను. బుమ్రా నాకు ఎలా బౌలింగ్ చేయబోతున్నాడో నాకు తెలుసు. ఇంకో మంచి విషయం ఏంటంటే అతడికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయో కూడా నాకు తెలుసు. నన్ను ఆశ్చర్యపరిచేలా ఏమీ చేయలేదు' అని అన్నాడు. అలానే మ్యాచ్ ప్రారంభంలో బుమ్రా కంటే మరో పేసర్ మహ్మద్ షమీని ఎదుర్కోవడం కష్టంగా ఉంటుందని డకెట్ అంగీకరించాడు. ఆ ఓపెనింగ్ స్పెల్‌ను దాటగలిగితే, భారీ పరుగులు సాధిస్తానని అన్నాడు. డకెట్ భారత జట్టు గురించి కూడా మాట్లాడాడు. 'భారతదేశం స్వదేశంలో కంటే విదేశాల్లో చాలా భిన్నంగా ఉంటుంది. ఇది మనం ఓడించాల్సిన జట్టు. మనం ఓడించగల జట్టు అని నేను భావిస్తున్నాను. ఇది మంచి సిరీస్ అవుతుంది' అని చెప్పాడు. డకెట్ మాటలు చాలా మంది క్రికెట్ అభిమానులకు నచ్చలేదు. డకెట్‌కు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్?లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నెగెటివ్ కామెంట్‌లు వెల్లువెత్తాయి. డకెట్ తనను తాను సమర్థించుకోవడానికి ప్రయత్నించాడు. 'నేను బుమ్రా బౌలింగ్‌లో పరుగులు చేస్తానని ఎప్పుడూ చెప్పలేదు. ఊహాగానాలకు ముందు ఆర్టికల్ చదవండి' క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. కానీ సోషల్ మీడియాలో కామెంట్లు ఆగలేదు. చివరికి అతడు తన అకౌంట్‌ని డీయాక్టివేట్ చేశాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత రాలేదు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ చివరి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా వెన్నుకి గాయమైంది. దీంతో ఇటీవల ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. అలానే 2025 %శూా% ప్రారంభంలో కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని సమాచారం. బీసీసీఐ వైద్య బృందం గ్రీన్ సిగ్నల్ ఇస్తేనే బుమ్రా ముంబయి ఇండియన్స్ జట్టులో చేరగలడు..



## కోహ్లీకి సవాల్ విసిరిన వరుణ్ చక్రవర్తి!

కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఐపీఎల్ 2025 సీజన్ గ్రాండ్ గా ప్రారంభం కానుంది. అయితే ఈ మ్యాచ్ లో అందరి దృష్టి ఆర్సీబీ స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పైనే ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోహ్లీపై వరుణ్ చక్రవర్తి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. ఆర్సీబీతో మ్యాచ్ కోసం తాను హోం వర్క్ పూర్తి చేసినట్లు తెలిపాడు. "విరాట్ కోహ్లీపై ఆడటం కచ్చితంగా ఎక్సైటింగ్ గానే ఉంటుంది. సవాల్ గా ఉంటుంది. అతడు నా బౌలింగ్ లో అద్భుతంగా ఆడాడు. అలానే నేను కూడా మంచి ప్రదర్శనే చేశాను. ఏ స్థాయి క్రికెట్ అయినా ప్రత్యర్థి జట్టును తక్కువ అంచనా వేయకూడదు. ఐపీఎల్ లోనూ ప్రతీ టీమ్ అంతే. ఒక దాని మించి ఇంకొకటి ఉంటుంది. ఆర్సీబీకి మంచి నాణ్యమైన జట్టు ఉంటుంది. అయినప్పటికీ ఆ జట్టును ఎదుర్కొనేందుకు చేయాల్సిన హోం వర్క్ పూర్తి చేశాం. నేను కూడా నా వ్యూహాలను రచించాను.


## అట్టహాసంగా ఐపీఎల్ వేడుకలు

### అదిరిపోయే ఆరంభం

### ఘనంగా ప్రారంభమైన ఐపీఎల్ 2025 సీజన్

### వేడుకలను ప్రారంభించిన షారుఖ్ ఖాన్


### పాటలతో అలరించిన శ్రేయా ఘోషల్



అదిరిపోయే ఆరంభ వేడుకల మధ్య ఐపీఎల్ 2025 సీజన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ఆరంభ వేడుకలను బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ప్రారంభించగా.. ప్రఖ్యాత సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన పాటలతో అలరించారు. ఆమి ఝే తోమర్ పాటతో మొదలు పెట్టిన శ్రేయా.. మా తుఝే సలాం సాంగ్‌తో తన ప్రదర్శనను ముగించారు. తన ప్రత్యేకమైన పాటను 10 ఫ్రాంచైజీలకు అంకితమిచ్చారు. అయితే ఆడియో క్వాలిటీ సరిగ్గా లేదని స్టేడియంలోని చాలా మంది అభిమానులు ఫిర్యాదు చేశారు. అనంతరం దిశా పటానీ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. పలు హిందీ సాంగ్స్‌కు దిశా పటానీ చిందేసింది. ఆ తర్వాత ప్రముఖ ర్యాపర్ కరణ్ ఆజ్లా తన గాత్రంతో అభిమానులను అలరించాడు. అనంతరం షారూఖ్ ఖాన్ ఈ వేడుకలకు హోస్ట్‌గా వ్యవహరించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీని స్టేజీపైకి ఆహ్వానించాడు. 18 సీజన్లుగా ఆడుతూ అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆటగాడిగా అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. కోహ్లీతో సరదాగా మాట్లాడిన షారూఖ్ ఖాన్.. అనంతరం కేకేఆర్ సెన్సేషన్ రింకూ సింగ్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి గోల్డెన్ జనరేషన్ ఆటగాళ్లకు కుర్రాళ్లు పోటీ ఇస్తారా? అని రింకూ సింగ్‌ను ప్రశ్నించగా.. తాను కూడా ఆ జనరేషన్ ఆటగాడినేని, వాళ్లు ఓల్డ్ జనరేషన్ కాదని బదులిచ్చాడు. అనంతరం రింకూ సింగ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ డ్యాన్స్ చేయగా.. విరాట్ కోహ్లీ పడి పడి నవ్వుకున్నాడు. ఆ తర్వాత కోహ్లీ కూడా షారూఖ్‌తో కలిసి డ్యాన్స్ చేశాడు.అనంతరం బీసీసీఐ పెద్దలతో పాటు ఆరంభ వేడుకల్లో పాల్గొన్న సెలెబ్రిటీలను స్టేజీపైకి షారుఖ్ ఖాన్ ఆహ్వానించగా.. కేకేఆర్, ఆర్సీబీ కెప్టెన్లు అజింక్యా రహానే, రజత్ పటీదార్‌లు ట్రోఫీని స్టేజిపైకి తీసుకొచ్చారు. బీసీసీఐ పెద్దలంతా కలిసి భారీ కేకును కట్ చేసి ఐపీఎల్ 2025 సీజన్‌ను ప్రారంభించారు. జాతీయ గీతంతో ఆరంభ వేడుకలను ముగించారు.

## ఐపీఎల్‌కి ముందు ఇర్ఫాన్ పఠాన్‌కి షాక్!

### ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి తొలగింపు



ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి మాజీ భారత ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ ను తొలగించారు. కొంతమంది ఆటగాళ్ళు అతనిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఇర్ఫాన్ పఠాన్ తన కామెంటరీలో కొంతమంది ఆటగాళ్లను లక్ష్యంగా చేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. ఇది గతంలో సంజయ్ మంజ్రేకర్ కు కూడా జరిగింది. ఈ వివాదం తరువాత, ఇర్ఫాన్ పఠాన్ కు ఐపీఎల్ 2025 లో కామెంటరీ అవకాశం దక్కలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ కామెంటరీ ప్యానెల్ నుంచి టీమిండియా మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌ను తొలగించారు. గతంలో అనేక సీజన్లకు కామెంటేటర్‌గా వ్యవహరించిన ఇర్ఫాన్‌ను ప్యానెల్ నుంచి తొలగించడానికి ప్రధాన కారణం అతనిపై వచ్చిన తీవ్రమైన ఆరోపణలే. ఇర్ఫాన్ పఠాన్ కామెంట్రీ చేస్తున్నప్పుడు కొంతమంది ఆటగాళ్లను టార్గెట్‌గా చేసుకుంటున్నాడనే విమర్శలు వచ్చాయి. ఆయన విమర్శనాత్మక వ్యాఖ్యలు వ్యక్తిగతంగా ఉన్నాయనే కొంతమంది బహిరంగంగానే విమర్శించారు. అందువల్ల, అతన్ని ఐపీఎల్ 2025 కామెంటరీ ప్యానెల్ నుండి తొలగించినట్లు సమాచారం. ముఖ్యంగా ఇర్ఫాన్ పఠాన్ కొంతమంది భారత ఆటగాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేసినట్లు నిర్ధారణ కావడంతోనే అతన్ని ప్యానెల్ నుండి తొలగించినట్లు తెలుస్తోంది. కొంతమంది ఆటగాళ్ళు పఠాన్ కామెంట్రీపై బీసీసీఐకి ఫిర్యాదు చేశారు. ఈ ఆటగాళ్ళు ఇర్ఫాన్ తమ గురించి వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. ఈ కారణంగానే ఈ ఏడాది ఐపీఎల్ కామెంటరీ ప్యానెల్ కు అతన్ని పరిగణించవద్దని బీసీసీఐ సూచించినట్లు సమాచారం. గతంలో సంజయ్ మంజ్రేకర్ పై ఇలాంటి ఆరోపణలు వచ్చాయి. అందువల్ల, అతన్ని కూడా కొన్ని సంవత్సరాలు ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి తప్పించారు. ఇప్పుడు ఈ జాబితాలో ఇర్ఫాన్ పఠాన్ కూడా చేరాడు.



# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# సమంతపై వేణుస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు



వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య- శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీల పై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారు అంటూ వివాస్పద కామెంట్స్ చేసింది. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు. అలాగే ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ కు ఒళ్లంతా గాయాలే ఆ విషయం ఎవరికి చెప్పడం లేదు. అందుకే రాజా సాబ్ సినిమా రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వీడియో సోషల్ మీడియాతో పాటు సినీ సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారింది. దాంతో నెటిజన్స్ వేణు స్వామిపై మండిపడుతున్నారు.

# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

## ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల



బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ. 1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకొచ్చింది.

# మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ – నిధి అగర్వాల్



సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రష్మిక కోసమే స్పెషల్ సాంగ్



నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written